Regd. No. H. 18.

విడిప్రతి 30 పైసలు

శుక్రవారం 20-10-72

'ఆల్‌విటాల్'

నరముల పటుత్వము, రక్తవృద్ధి,
దీర్ఘశక్తి కలిగించే నూతన టానిక్కు
సేవించుడు.

220 మి. లీ. రూ. 5-90 లు
450 మి. లీ. రూ. 10-90 లు

అన్ని మందుల షాపులలోను దొరకును.
☞ కోరినవారికి కేటలాగు ఉచితం.

వి. యస్. శర్మా,
రాయాజీవీధి - నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 42

20-10-72 శుక్రవారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్‌లో

ON HER MAJESTY'S
SECRET SERVICE

ఆన్‌హర్ మెజిస్టీస్
సీక్రెట్ సర్వీస్

జేమ్సుబాండ్ 007 గూఢచారి
కలర్ చిత్రం.

## రోటరీ నేత్ర శిబిరం



నెల్లూరు రోటరీక్లబ్ ఆధ్వర్యాన అల్లూరులో ఉచిత నేత్ర శిబిరం జరిగింది. ఆపరేషన్ రోగి ప్రక్కన డాక్టర్లు తదితరులు: చిత్రంలో ఎడమనుండి కుడికి- డాక్టర్ పట్టాభిరామరెడ్డి, డాక్టర్ బొమ్మా శివకుమార్‌రెడ్డి, డాక్టర్ రఘురామిరెడ్డి- సర్‌పంచ్ సీతారామరెడ్డి, బుచ్చి సమితి ఉపరాజా వెంచురామరెడ్డి.

దీపావళి పండుగకు

డి. సి. యం. చీరలు

మీ అలంకారానికి అనుగుణంగా
ఆకర్షణీయమైన డిజైన్లలో

ప్రింటెడ్ రూబియా, ఫుల్‌వాయిల్, హాఫ్‌వాయిల్
మరెన్నోరకాల చీరెలు వచ్చియున్నవి.

మిల్లువారు నిర్ణయించిన ధరలకే లభించగలవు

ఒక్కసారి మా షోరూమును దర్శించండి
అన్నివిధాల సాటిలేనివని ఋజువుకాగలదు.

డి. సి. యం. షో రూమ్

ట్రంకురోడ్డు :—: నెల్లూరు.

# భూపరిమితుల చట్టం

## దేవాలయ భూములకుకూడా వర్తింపు?

## చట్టం అమలుకు యువశక్తి సమీకరణ

భూసంస్కరణల కార్యక్రమంలో మరొక ముఖ్యఘట్టం రాబోయే శాసనసభా సమావేశంలో పూర్తికావచ్చును.

ఈలోగా ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు ఇంతవరకు ఆమోదించిన శాసనం అమలుకు కావల్సిన చర్యలు రూపొందిస్తున్నారు. ఉత్సాహవంతులు, విద్యావంతులు, సమసమాజస్థాపన కృషిలో ఆసక్తిగల యువకులను సంఘటిత పరచడానికి ప్రయత్నాలు ఆయన ప్రారంభించారు

ఇదివరకు రాష్ట్ర శాసనసభ ఆమోదించిన భూకమతాల గరిష్ట పరిమితి బిల్లు సమగ్రమైన భూసంస్కరణలను ప్రతిబింబించదు. ఎందుకంటే ప్రత్యేక వ్యక్తిగత భూస్వామ్య హక్కులను పరిమితం చేయడమే దాని ఉద్దేశం. వ్యక్తిగత భూస్వామ్యం పరిధిలోనుంచి లక్షల ఎకరాల భూమివుంది. అంతేకాక పరిమితులనుదాటిన మిగులుభూముల పంపకానికి ప్రతిఫలం నిర్ణయించడంలో ఇంతవరకు కాంగ్రెసుపార్టీ అఖిలభారత విధానాన్ని రూపొందించలేదు.

అయినా రాష్ట్ర ప్రభుత్వం భూకమతాల పరిమితుల శాసనంలో ఒక సూత్రాన్ని అంగీకరించింది. ప్రతి భూస్వామినుండి లభ్యమయిన మిగులుభూమికి ల్యాండు రివిన్యూకి అన్నిరెట్లు ప్రతిఫలం ఇవ్వాలనేది ఆసూత్రం. అంటే చిన్నరైతులనుండి లభ్యమయిన మిగులుభూములకు యీ సూత్రం వల్లహెచ్చు ప్రతిఫలం దొరుకుతుంది. పెద్ద భూస్వాములవల్లవచ్చే మిగులుభూములకు తక్కువ ప్రతిఫలం దొరుకుతుంది

కాని కొందరి అభిప్రాయంలో ఇది దారుణమైన ప్రతిఫల నిర్ణయవిధానమని. కొన్ని రాష్ట్రకాంగ్రెసు ప్రభుత్వాలు

—తరువాత 10 వ పేజీలో

## ధర్మతేజకు శిక్ష

న్యాయానికి, చట్టానికి ఎంత బలవంతులైతేనేమి, ఎంత ధనవంతులైతేనేమి!

శ్రీ జయంతి ధర్మతేజ సామాన్య వ్యక్తిగా జీవితాన్ని ప్రారంభించాడు. నివురుకప్పిన అతని అఖండ ప్రజ్ఞా విశేషాలు ఒక్కసారి ప్రకాశించి అసమాన్య వ్యక్తిగా లోకఖ్యాతిని కల్గించాయి. నౌకా నిర్మాణంలో తనకుతానేసాటి అనిపించుకున్నాడు శ్రీ తేజ. తెలుగువారు గర్వించదగిన వాడనిపించుకున్నాడు. అతని మూలంగా దేశానికి మహోపకారం జరుగుతుందని వూహించారు. కాని విధి మరో విధంగావుంది. మోసము, తప్పుడు లెక్కలు, ఫోర్జరీ నేరాలలో అతను చిక్కుకున్నాడు. ఢిల్లీ సెషన్సుజడ్జి విచారించి, తేజాకు 3 ఏళ్ల శిక్ష; రూ. 14,13,000 జరిమానా విధిస్తూ తీర్పుచెప్పారు.

తేజవంటి వ్యక్తికి శిక్ష విధించవలసి రావడం బాధాకరమని న్యాయమూర్తి వెలిబుచ్చారు. తేజ దేశీయులకు ఎంత ఆశాభంగం కల్గించాడు!

శ్రీవారి జననము
23-10-1930

తపస్సు ప్రారంభం
22-6-1946



శ్రీ మమ్మిడివరం
భగవాన్ శ్రీ బాలయోగీశ్వరస్వామివారి

42-వ జన్మదినోత్సవము

పూజ్య శ్రీ భరతమాత బిడ్డలారా! మహాభక్తవర్యులారా?
హరిః ఓం తత్సత్ ఓం నమస్తే

శ్రీ పరీధావినామసంవత్సర కార్తీక శుద్ధ విదియకు సరియగు 8-11-72 తేదిన శ్రీవారి 42-వ జన్మదినోత్సవము నెల్లూరు టౌన్ హాలునందు మహావైభవోపేతముగా జరుగును. గాన భక్తాదులెల్లరు సదరు కార్యక్రమమునకు విచ్చేసి, జయప్రదమొనరించ ప్రార్థనలు:

కార్యక్రమము

8-11-72 తేది ఉదయం 4 గంటకు కలశస్థాపన, 42 జ్యోతులువెలిగించుట, విష్ణు సహస్రనామహవనము (తులసిదళములతో) బ్రహ్మశ్రీ విశ్వనాథశాస్త్రులువారు యాజ్ఞికులు, నగరసంకీర్తనము, వివిధప్రదేశములనుండివచ్చిన భజనమండలులతో అఖండనామ సంకీర్తనము భజనలు జరుగును.
మధ్యాహ్నము: 12 గంటలకు బీదలకు అన్నదానము

9-11-72 తేది ఉదయం 5 గంటలకు కలశ ఉద్వాసన, భగవద్గీత పారాయణము (18 అధ్యాయములు).
సా. 3 గంటలకు జన్మదినోత్సవసభ.
అధ్యక్షులు: బ్రహ్మశ్రీ శ్రీశ్రీ నిత్యానందగిరిస్వాములవారు.
ఈ సభలో పలుప్రాంతములనుండి విచ్చేసిన స్వాములవార్లు, పెద్దలు, పండితులు ఉపన్యసింతురు.
సా. 6 గంటకు శ్రీమతి జె. రత్నవెంకటసుబ్రహ్మణ్యం భాగవతారిణి గారిచే భగవాన్ శ్రీ బాలయోగీశ్వరులవారి జీవిత చరిత్ర హరికథ కాలక్షేపము జరుగును.
9 గంటలకు కార్యక్రమ సమాప్తము.

గమనిక: ఆహ్వానితులకు భక్తులకు భోజనసౌకర్యములుగలవు

ఇట్లు భగవాన్ శ్రీ బాలయోగీశ్వర చరణదాసులు,

స్వామి భక్తచరణ్ వేంకటరమణాశి,
బాలసాధు శ్రీమతి రుక్మిణమ్మ.

శ్రీ దత్తాత్రేయమఠం, టౌనుహాలురోడ్డు, నెల్లూరు.
ఓం తత్సత్ నమస్తే.

